# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 18-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 287 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఢిల్లీలో స్కూల్స్ మూసివేత.. ఎందుకంటే..?

ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రస్తుతం ఒక ప్రధాన ఆందోళనగా మారింది. రాజధాని నగరం తరచూ ప్రపంచంలో అత్యంత కాలుష్యంతో కూడిన నగరాల జాబితాలో నిలుస్తుంది. ఈ తీవ్రమైన కాలుష్యం అనేక కారణాల వల్ల ఏర్పడుతుంది మరియు దీని ప్రభావం ప్రజల ఆరోగ్యంపై తీవ్రంగా ఉంటుంది. ఢిల్లీ ఎన్సీఆర్ పరిధిలో గ్రేడేడ్ రెస్పాన్స్ యాక్షన్స్ ప్లాన్ -4 కింద ప్రభుత్వం మరిన్ని నిబంధనలు విధించింది.

### రాష్ట్రంలో మోగనున్న ఎన్నికల నగరా..

తెలంగాణ రాష్ట్రంలో మరో ఎన్నికకు రంగం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. జనవరిలో పంచాయితీ ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. డిసెంబర్ చివరి వారంలో పంచాయితీ ఎన్నికలకి సంబంధించిన షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## భాజపాతో దోస్తీకి... ఎన్‌పీపీ కటీఫ్...

### మణిపూర్‌లో హింసపై అమిత్ షా సమీక్ష

- మణిపూర్ లో మళ్లీ హింసాత్మక పరిస్థితులు నెలకొన్నాయి
- మణిపూర్‌లో కీలక రాజకీయ పరిణామాలు



న్యూ ఢిల్లీ,నవంబర్17,(నిజం చెపుతాం) ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో మళ్లీ హింసాత్మక పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల సీఆర్‌పీఎఫ్ ఎన్‌కౌంటర్‌లో 10 మంది మృతి చెందడం, ఈ క్రమంలోనే మైతెయ్ తెగకు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం తాజా ఉద్రిక్తతలకు కారణమయ్యాయి. ఈ పరిణామాల నడుమ మణిపూర్‌లో కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. భాజపా ప్రభుత్వానికి ఎన్‌పీపీ మద్దతు ఉపసంహరించుకోగా.. అక్కడి తాజా పరిస్థితులపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమీక్ష నిర్వహించారు. ఉన్నతాధికారులతో సమావేశమైన ఆయన.. రాష్ట్రంలో శాంతిస్థాపనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహారాష్ట్రలో తన ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకుని దిల్లీకి తిరిగి వచ్చిన వెంటనే కేంద్ర మంత్రి ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. భాజపా ఆధ్వర్యంలోని మణిపూర్ సర్కారుకు తమ మద్దతును ఉపసంహరించుకున్నట్లు నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) అధ్యక్షుడు, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా ప్రకటించారు. "రాష్ట్రంలో శాంతిభద్రతల సంక్షోభాన్ని పరిష్కరించడంలో, సాధారణ స్థితిని పునరుద్ధరించడంలో బీరేన్ సింగ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. హింసాత్మక ఘటనల్లో అనేకమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి మా మద్దతును తక్షణమే ఉపసంహరించుకుంటున్నాం" అని భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డాకు రాసిన లేఖలో ఎన్‌పీపీ తెలిపింది. మణిపూర్ అసెంబ్లీలో మొత్తం 60 సీట్లు ఉండగా.. 53 స్థానాలతో ఎన్డీయే అధికారంలో ఉంది. ఇందులో ఎన్‌పీపీకి ఏడు సీట్లు ఉన్నాయి.

## రాష్ట్రంలో పెరుగుతోన్న చలి...

- పిల్లలు, వృద్ధులు జాగ్రత్త..
- కొన్ని జిల్లాల్లో 11 నుంచి 15 డిగ్రీల సెల్సియస్..
- నవంబర్ 19, 20 తేదీల్లో ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం

హైదరాబాద్,నవంబర్17,(నిజం చెపుతాం) తెలంగాణలోని వివిధ జిల్లాలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హైదరాబాద్ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో 11 నుంచి 15 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. ఆదిలాబాద్, జగిత్యాల, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్లలో ఆదివారం నుంచి నవంబర్ 20 వరకు ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉందని ఆ శాఖ అధికారులు చెప్పారు.

## మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణంలో కీలక ముందడుగు

మామునూరు,నవంబర్17,(నిజం చెపుతాం): వరంగల్ జిల్లా మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణంలో మరో ముందడుగు పడింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఎయిర్‌పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ.. ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్‌ను సిద్ధం చేయాలని ఎయిర్‌పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్‌పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్‌వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది.

## తగ్గేదే లే.... ఆ ప్రాజెక్ట్‌పై ముందుకే...

- మూసీ పునరుజ్జీవం ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు
- కిషన్ రెడ్డిని గుజరాత్ కా గులామ్
- తమ హయాంలో తెలంగాణ అభివృద్ధి చెందడాన్ని ఓర్వలేకపోతున్నాడంటూ విమర్శ
- తెలంగాణ ప్రజలను మోసం చేస్తోన్నాడంటూ రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్17,(నిజం చెపుతాం) మూసీ పునరుజ్జీవం ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, విమర్శలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిప్పి కొట్టారు. ఎదురుదాడికి దిగారు. కిషన్ రెడ్డిని గుజరాత్ కా గులామ్‌గా అభివర్ణించారు. తమ హయాంలో తెలంగాణ అభివృద్ధి చెందడాన్ని ఓర్వలేకపోతున్నాడంటూ విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రస్తుతం నాగ్‌పూర్‌లో ఉన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో శివసేన (ఉద్ధవ్ థాకరే)- నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్)- కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తోన్నారు. మహా వికాస్ అగాఢీ అభ్యర్థుల కోసం తెలుగు వాళ్లు ఎక్కువగా స్థిరపడిన నియోజకవర్గాల్లో పర్యటిస్తోన్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు రేవంత్ రెడ్డి. భారతీయ జనతా పార్టీ తెలంగాణ నాయకులు చేపట్టిన మూసీ నిద్ర గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చారు. కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పు పట్టారు. రాష్ట్రం అభివృద్ధి చెందుతోంటే నిందలు వేస్తోన్నారంటూ ఆరోపించారు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తే కిషన్ రెడ్డి చప్పట్లు కొట్టి హర్షం వ్యక్తం చేశారని, ఆ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం 50,000 మందిని తరలించిందని గుర్తుచేశారు. అలాంటి ప్రాజెక్టే తాము చేపడితే విమర్శలు గుప్పిస్తోన్నాడని, దీన్ని వ్యతిరేకిస్తోన్నాడని అన్నారు. దీన్ని బట్టి చూస్తే కిషన్ రెడ్డి గుజరాత్‌కు గులాంలా మారినట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. గుజరాత్ మోడల్‌కు ధీటుగా తెలంగాణ మోడల్ అభివృద్ధి చెందుతోందని, ఇది దేశానికే రోల్ మోడల్ అవుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో తన సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాలు దేశం మొత్తానికీ ఆదర్శవంతమౌతాయని, గుజరాత్ మోడల్ ఘోరంగా విఫలమౌతుందని చెప్పారు. కిషన్ రెడ్డి సహా తెలంగాణ బీజేపీ నాయకులు ఏమనుకున్నా గానీ మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తామని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను నిర్దేశించుకున్న గడువులోగా పూర్తి చేస్తామని అన్నారు. తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్‌గా నిలుపుతామని స్పష్టం చేశారు.

## తెలంగాణలో ఈవీలకు నో రోడ్ ట్యాక్స్




హైదరాబాద్,నవంబర్17,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. పర్యావరణానికి హాని కలిగించకుండా, వాయు కాలుష్యాన్ని నియంత్రించేలా అడుగు ముందుకేసింది. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని మరింత ప్రోత్సహించేలా చర్యలు చేపట్టింది. ఎలక్ట్రిక్ వాహనాలకు రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి పూర్తి మినహాయింపు ఇచ్చింది రేవంత్ రెడ్డి సర్కార్. అన్ని రకాల ఎలక్ట్రిక్ వాహనాలకూ వర్తింపజేసింది. అన్ని రకాల వాహనాలు అంటే- టూ వీలర్లు, కార్లు, బస్సులు, ట్రాక్టర్లు, ఇ- ఆటోలు, ట్యాక్సీలు.. ఇలా ఏ వాహనమైనా సరే అవి ఎలక్ట్రికల్ వెహికల్స్ అయితే చాలు- వాటికి రోడ్ ట్యాక్సులు, రిజిస్ట్రేషన్ల ఫీజు నుంచి వంద శాతం మినహాయింపు ఉంటుంది. వాటిని కొనుగోలు చేసిన వాళు ఒక్క రూపాయి కూడా రోడ్ ట్యాక్స్ గానీ, రిజిస్ట్రేషన్ ఫీజు గానీ చెల్లించనక్కర్లేదు. ఇకపై రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించనక్కర్లేదు.

## తెలంగాణలో ఇద్దరు ముఖ్యమంత్రులు...

- కేటీఆర్ కు తెలియకుండానే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందా అని ప్రశ్న
- బండి సంజయ్ వ్యాఖ్యలు



హైదరాబాద్,నవంబర్17,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. కేటీఆర్ చాలా అమాయకంగా నటిస్తున్నారని, ఆయన నటనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. కేటీఆర్ కు తెలియకుండానే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందా? అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంభకోణం అంశాల్లో అరెస్టులు జరుగుతాయని కాంగ్రెస్ నేతలు చెప్పారని... కానీ, కాంగ్రెస్ హైకమాండ్ ను బీఆర్ఎస్ నేతలు కలవగానే కాళేశ్వరం స్కామ్ ఎటు పోయిందో? అని ఎద్దేవా చేశారు.

## రైతులు ధాన్యం విక్రయించేందుకు టైమ్ స్లాట్ విధానం

- రైతులు ధాన్యం విక్రయించేందుకు సులభమైన ప్రక్రియ
- వాట్సాప్ ద్వారా సేవలు

అమరావతి,నవంబర్17,(నిజం చెపుతాం) రైతులు తమ ధాన్యం విక్రయించేందుకు ఏపీ ప్రభుత్వం ఓ ప్రత్యేక వాట్సాప్ నెంబరును అందుబాటులోకి తీసుకువచ్చింది. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు 73373 59375 నెంబరు ద్వారా ఏపీ ప్రభుత్వం సేవలు అందించనుంది. ఈ నెంబరుకు వాట్సాప్ లో హాయ్ అని సందేశం పంపగానే, ఏఐ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సేవలు అందుబాటులోకి వస్తాయి. దీనిపై ఏపీ ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతులు తమ ధాన్యం విక్రయించే క్రమంలో వారికి సమయం వృథా కాకుండా ఈ వాట్సాప్ నెంబరును తీసుకువచ్చామని చెప్పారు. ఈ వాట్సాప్ నెంబరు ద్వారా సేవలు పొందాలనుకునే రైతులు తొలుత తమ ఆధార్ కార్డుతో కేవైసీ చేయించుకోవాల్సి ఉంటుంది.

## దిల్లీలో స్టేజ్-4ఆంక్షలు...

- పాఠశాలలన్నీ మూసివేత..
- ట్రక్కులకు నో ఎంట్రీ...



దిల్లీ,నవంబర్17,(నిజం చెపుతాం): దేశ రాజధాని నగరం దిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకీ క్షీణిస్తోంది. వాయు కాలుష్యం స్థాయిలు పెరగడంపై ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికే పలు ఆంక్షలు విధించగా.. తాజాగా మరిన్ని కఠిన ఆంక్షలు అమలు చేయాలని నిర్ణయించింది. దీంతో దిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్%×ు%' కింద మరిన్ని నిబంధనలను నవంబర్ 18 (సోమవారం) ఉదయం 8గంటల నుంచి అమలు చేయనున్నట్లు తెలిపింది. దిల్లీలో వాయు నాణ్యత సూచీ రాత్రి 7గంటల సమయానికి 457కి పెరగడం గమనార్హం. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు దిల్లీలోని పాఠశాలల్లో కేవలం ఆన్‌లైన్ తరగతులే నిర్వహించనున్నట్లు సీఎం ఆతిశీ ప్రకటించారు. దిల్లీలోకి ట్రక్కుల (నిత్యావసర వస్తువులు, సర్వీసులు అందించే ట్రక్కులు మినహా)కు ప్రవేశాన్ని నిలిపివేయాలని ఆదేశం. ఎల్‌ఎన్‌జీ, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్, బీఎస్-4 డీజిల్ ట్రక్కులు మాత్రమే అనుమతి. ఎలక్ట్రిక్, సీఎన్‌జీ, బీఎస్-4 వాహనాలు మినహా దిల్లీ వెలుపల రిజిస్ట్రేషన్‌తో ఉన్న తేలికపాటి కమర్షియల్ వెహికల్స్ ప్రవేశంపై నిషేధం.

## సీఎం రేవంత్‌రెడ్డికి కమలదళం రక్షణ కవచంగా ఉంది: కేటీఆర్



హైదరాబాద్,నవంబర్17,(నిజం చెపుతాం): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కమలదళం రక్షణ కవచంగా ఉందని, దోస్త్‌ను కాపాడేందుకు చీకటి రాజకీయం చేస్తున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి మూసీ బాధితుల ఆక్రందనలు ఇప్పుడు గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. లగచర్ల ఘటనను పక్కదారి పట్టించేందుకు కాదా మూసీ నిద్ర అని నిలదీశారు. హైడ్రాను మొదట స్వాగతించింది వారైతే.. బుల్డోజర్‌లను అడ్డుకుంటామన్నది తామని అన్నారు. రేవంత్‌రెడ్డిని మొదట అభినందించింది వారైతే.. మూసీ బాధితులకు భరోసా ఇచ్చింది తామని కేటీఆర్ తెలిపారు. అకస్మాత్తుగా మూసీ బాధితులు గుర్తుకు రావడం వెనుకున్న మతలబు ఏమిటన్న ఆయన.. ఎవరిని కాపాడటం కోసమని ప్రశ్నించారు. ఎవరిని ముంచడం కోసం... మరెవరిని వంచించడం కోసమని అడిగారు. రేవంత్ రెడ్డిని కాపాడటం కోసమే ఈ డైవర్షన్ డ్రామాలు అని ఎద్దేవా చేశారు. లగచర్ల రైతులకు తెలంగాణ భాజపా అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. మీ పాలి 'ట్రిక్స్'ను తెలంగాణ గమనిస్తోందని, సరైన వేళ ఆట కట్టిస్తుందని కేటీఆర్ తెలిపారు.

## కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది

- కలెక్టర్ పై దాడి చేయించింది కేటీఆరే: కొండా సురేఖ
- అమాయకులను కేటీఆర్ బలి చేస్తున్నారన్న సురేఖ
- వరంగల్ ను రాష్ట్రానికి రెండో రాజధాని చేసే దిశగా అడుగులు



హైదరాబాద్,నవంబర్17,(నిజం చెపుతాం) లగచర్లలో కలెక్టర్ పై దాడి చేయించింది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరేనని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. వెనుక ఉండి కేటీఆర్ దాడి చేయించారని అన్నారు. అమాయకులను కేటీఆర్ బలి చేస్తున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ లో ఉన్న అధికారులను విదేశాల్లో దాచారని కొండా సురేఖ విమర్శించారు. బీఆర్ఎస్ నేతలకు పిచ్చి పట్టిందని... వాళ్లంతా సైక్రియాటిస్ట్ కు చూపించుకోవాలని అన్నారు. వాస్తవాలు వెలుగు చూసిన తర్వాత కేటీఆర్ పై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ దుష్టపాలనను అంతమొందించి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా విజయోత్సవ సభను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా లక్ష మంది మహిళలతో విజయోత్సవ సభను నిర్వహిస్తామని తెలిపారు. వరంగల్ ను రాష్ట్రానికి రెండో రాజధానిగా చేసే దిశగా అడుగులు పడుతున్నాయని చెప్పారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు మంచి స్పందన



సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 17,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని మహ్మదాబాద్ గ్రామంలో ఆదివారం రోజు అధికారులు కుటుంబ సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి మునగాల గోవర్ధన్ రెడ్డి,ఇతర గ్రామస్తులందరూ తమ కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు కంచనపల్లి రవికాంత్,హరి కిషన్ రెడ్డి, తదితరులు,పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఇంట పెళ్లి సందడి

**పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి**



సంస్థాన్ నారాయణపురం నవంబర్ 17,(నిజంచెపుతాం):నాగర్ కర్నూల్ మాజీ శాసనసభ్యులు ప్రముఖ వ్యాపారవేత్త మర్రి జనార్దన్ రెడ్డి,జమునా రెడ్డి కుమారుడైన శశిధర్ రెడ్డి,అక్షితల వివాహం ఆదివారం రోజు మాదాపూర్ లోని హైటెక్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వివాహంలో నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.సందర్భంగా పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ నాయకులు కందకట్ల సురేందర్ రెడ్డి,సున్కోజ్ రమేష్,తదితరులు,పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యేని కలిసిన అంబటి సోమన్న,బడేసాబ్



సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 17,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం ఆదివారం రోజున మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఐయన్టియుసి జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న,మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బడేసాబ్ మరియు మండల అధ్యక్షులు,మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి,ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

## అశోక్ నగర్ అయ్యప్ప గుడి లో మహా అన్నదాన ప్రారంభం - బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ నవంబర్ 17 (నిజం న్యూస్)

బి ఎల్ ఆర్ బ్రదర్స్ ప్రస్థానం అయ్యప్ప స్వామి వారి అన్నదానం నుండి ప్రారంభమైనదని గుర్తు చేస్తూ, మరల అదే ఆరంభానికి పునాది వేస్తున్నారు. ఈ నెల 20న బుధవారం నుండి స్థానిక అశోక్ నగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమానికి గుడిపాటి నవీన్ బ్రదర్స్ పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. నియోజకవర్గంలోని అయ్యప్ప మాల ధరించిన స్వాములు అందరూ ఈ మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "స్వామి వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం స్థానిక స్వాములకు ఆత్మీయతను, సేవా స్ఫూర్తిని కలిగిస్తుందని ఆశిస్తున్నాను" అన్నారు.మహా అన్నదాన కార్యక్రమం సమర్పణ: బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో.

# జంకుతండలో బూడిద భయం - క్యాన్సర్, హృద్రోగాల బెడదపై ప్రజల ఆందోళన





మిర్యాలగూడ నవంబర్ 17 (నిజం న్యూస్)

మిర్యాలగూడ సమీపంలోని జంకుతండ గ్రామ పంచాయతీ పరిధిలోని మాలోత్ తండ, ఇండస్ట్రియల్ కాలనీ, రాజీవ్ నగర్, జంగాల కాలనీ, జంకుతండ వాసులు పరిశ్రమల బూడిదతో నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో పది భారీ రైస్ మిల్లులు, రెండు నుంచి మూడు చిన్న మిల్లులు నిర్వహించబడుతున్నాయి. మిల్లుల యాజమాన్యాలు నిబంధనలు పాటించకుండా పరిశ్రమల నుంచి పొగ, బూడిద, దుమ్మును బయటకు వదులుతుండటంతో ఈ కాలనీల వాసులు తీవ్ర ప్రభావితమవుతున్నారు.ఇంటి ముందు బట్టలు, గృహ సామాగ్రిపై నల్లటి బూడిద చేరి జీవన పరిస్థితులను దుర్భరంగా మార్చేస్తోంది. కాలుష్య గాలితో క్యాన్సర్, హృద్రోగాలు, ఇతర ఆరోగ్య సమస్యలు రావచ్చని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అనేక కుటుంబాలు తమ సభ్యులను క్యాన్సర్ వంటి వ్యాధులకు కోల్పోయి, మరింత మంది ప్రాణాలు కోల్పోవాలేమోనని భయపడుతున్నారు.పేదరికంలోనే జీవనానికి తట్టుకోలేక పోతున్న ఈ ప్రజలు పరిశ్రమల యాజమాన్యాలను ప్రశ్నించగా, "మాది కాదంటూ" బాధ్యతను తెలిగ్గా వదులుతున్నారని వాపోతున్నారు. మిల్లుల వల్ల కలుగుతున్న బూడిద, దుమ్ము సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.

సందర్భంగా ఓ బాధితుడు మాట్లాడుతూ, "ప్రతి ఉదయం లేచి చూస్తే ఇంటి సుమారుగా నల్లటి బూడిద ఉంటోంది. మా పిల్లలు, కుటుంబ సభ్యుల ఆరోగ్యం మీద ఈ పొగ, బూడిద విపరీతమైన ప్రభావం చూపుతోంది. ఇదంతా ఇంకెంతకాలం సహించాలో తెలియడంలేదు," అని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు వెంటనే పరిశ్రమల పర్యవేక్షణ జరిపి, కాలుష్య నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటుకై డిమాండ్ - దండెంపల్లి సత్తయ్య



మిర్యాలగూడ నవంబర్ 17 (నిజం న్యూస్)

తిప్పర్తి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఆదివారం హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, హమాలీల సమస్యలపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సమావేశంలో ఆయన ప్రధానంగా చేసిన డిమాండ్లు:

1. హమాలీలందరికీ పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించేలా హమాలి సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలి. 2. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం హమాలీల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలి.

3. కూరగాయల మార్కెట్లు, ప్రైవేట్ గోదాములు, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న హమాలీలకు కనీస పెన్షన్ రూ. 10,000 ఇవ్వాలి.

4. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి. 5. ఇల్లు లేని హమాలీలకు ఇందిర ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలి.

ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ, "హమాలీలు సమాజానికి కీలకమైన సేవలను అందిస్తున్నారు. వారికి ఆర్థిక భద్రత కల్పించడంలో ప్రభుత్వం ముందుకు రావాలి" అని పేర్కొన్నారు.తిప్పర్తి హమాలి యూనియన్ నూతన కమిటీ:

సభ అనంతరం తిప్పర్తి పట్టణ దిగుమతి-దిగుమతి హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవాధ్యక్షుడు: భీమగాని గణేష్అధ్యక్షుడు: నరాల వెంకన్నకార్యదర్శి: నూకల శ్రీనివాస్సభ్యులు: నరాల పరమేష్, నరాల చిన్న వెంకన్న, నూకల సైదులు, పిట్టల మధు, రమేష్, సురేష్, సతీష్, వెంకన్న, రాజు, వెంకటేష్ తదితరులు.భీమగాని గణేష్ మాట్లాడుతూ, "హమాలీల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి ఈ యూనియన్ కృషి చేస్తుంది" అని తెలిపారు.

## బీసీ సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ: బీసీ నాయకులందరికీ ఆహ్వానం



మిర్యాలగూడ నవంబర్ 17 (నిజం న్యూస్)

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నవంబర్ 25న ఉదయం 10 గంటలకు బీసీ సమరభేరి సమావేశం నిర్వహించబడుతుంది. ఈ సమావేశానికి మాజీ ఎంపీలు ఆర్. కృష్ణయ్య గారు, వి. హనుమంత్ రావు గారు, మరియు జాతీయ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ కన్వీనర్ గుజ్జా కృష్ణ గారు హాజరుకానున్నారు. బీసీ నాయకులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, దీన్ని విజయవంతం చేయాలని కోరుతున్నారు. ఈ సమావేశం ద్వారా బీసీ హక్కుల కోసం సమరభేరి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా ఉంది. బీసీ నాయకులు, కార్యకర్తలు, మరియు ఆసక్తి గల వ్యక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని, బీసీ హక్కుల కోసం సంఘీభావం వ్యక్తం చేయవచ్చు.సమావేశం వివరాలు:తేదీ: నవంబర్ 25, 2024సమయం: ఉదయం 10 గంటలుస్థలం: రవీంద్రభారతి, లక్డీకాపూల్, హైదరాబాద్

## వనం సత్యమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన కార్యాచరణ ప్రారంభం



మిర్యాలగూడ నవంబర్ 17 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: చైతన్య నగర్ రోడ్ నంబర్ 5 లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ వనం సత్యమ్మ అమ్మవారి ఆలయం పునర్నిర్మాణానికి చర్యలు ప్రారంభమయ్యాయి. గత 50 ఏళ్లుగా వనం అనగా తాటి వనం, వరి వనాలు, రైతులకు కావలసిన ప్రకృతి వనాలను కాపాడిన తల్లిగా ఈ అమ్మవారు భక్తులలో ప్రత్యేక గుర్తింపు పొందారు.

అమ్మవారి పునర్నిర్మాణ కార్యక్రమ ప్రణాళికను కోల సైదులు ముదిరాజ్ అధ్యక్షతన సమావేశంలో తుదిమెరుగులు దిద్దడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు బంటు సైదులు, కొంక వెంకన్న, కొంక దుర్గయ్య, బంటు ప్రతాప్, పర్సనబోయిన వెంకన్న, బంటు ఉపేందర్, పర్సనబోయిన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం భక్తి మరియు సమాజసేవ దృక్పథంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పునర్నిర్మాణానికి భక్తుల సహకారం కోరుతూ, ఈ ఆలయం మరింత ప్రాచుర్యం పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ విసిగా ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య -బీసీ సంక్షేమ సంఘం అభినందనలు



మిర్యాలగూడ నవంబర్ 17 (నిజం న్యూస్)

రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీకి వీసీగా నియమితులైన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య గారికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మరియు ఇతర బీసీ నేతలు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా, జాజుల శ్రీనన్న ప్రొఫెసర్ జానయ్య సేవలను ప్రశంసిస్తూ, "ఆయన అగ్రికల్చర్ రంగంలో, బీసీ సమాజం కోసం చేసిన కృషి అపూర్వం. ఆయన ఉన్నత బాధ్యతలు చేపట్టడం, తద్వారా సమాజానికి మరింత మేలు చేకూరుస్తాయి" అని అన్నారు.తన్నీరు రాంప్రభు కూడా అభినందనాలతో మాట్లాడుతూ, "ప్రొఫెసర్ జానయ్య గారి నాయకత్వంలో యూనివర్సిటీ మరింత అభివృద్ధి చెందుతుంది. ఆయన భవిష్యత్తులో బీసీ సమాజం కోసం ఇంకా బహుముఖ సేవలు అందిస్తారు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం బీసీ నేతలు, ప్రముఖ విద్యావేత్తలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఫోర్ట్ గ్రాండ్ కన్వెన్షన్‌లో గుంటకండ్ల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న కెటిఆర్, మిర్యాలగూడ బిఆర్ఎస్ ముఖ్య నేతలు



మిర్యాలగూడ నవంబర్ 17 (నిజం న్యూస్).

హైదరాబాద్ ఫోర్ట్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్‌లో గుంటకండ్ల సురేష్ రెడ్డి గారి కూతురు వివాహ వేడుకలు గ్రాండ్ గా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్. ముఖ్య అతిథిగా పాల్గొని, తన ఆశీర్వాదాలు అందించారు.ఈ వేడుకకు ప్రముఖ రాజకీయ నాయకులు కూడా హాజరయ్యారు. అందులో, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్, మరియు కృష్ణారెడ్డి కూడా పాల్గొని, వివాహ వేడుకలకు మరింత వైభవం ఇచ్చారు.ఇప్పటికే, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి మీ ఎండి షోయబ్, వివాహ వేడుకలలో పాల్గొని, వివాహ జరుపుతున్న కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకకు సంబంధించిన సందేశాలు, కేటీఆర్ మరియు ఇతర నాయకుల ప్రసంగాలు స్థానిక ప్రజలలో గొప్ప ఆనందం కలిగించాయి.

## మాదిగల ఐక్యతకు దశదిశలా పిలుపు - ఆత్మీయ సమ్మేళనం సదస్సు విజయవంతం



మిర్యాలగూడ నవంబర్ 17 (నిజం న్యూస్)

దామరచర్ల మండల కేంద్రంలో మాదిగ సోదరుల ఆత్మీయ సమ్మేళన సన్నాక సదస్సు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ ఏడుకొండలు మాదిగ, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు హాజరై ప్రసంగించారు.ఈ నెల 23న నల్లగొండలో జరగనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగలు ఐక్యంగా ముందుకు రావాలని, సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలని, పార్టీలకతీతంగా అందరూ సంఘీభావంతో పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సందాల మధు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కోట చంద్రబాబు మాదిగ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సందాల సదానందం, ఆకారపు గోపాల్, కొమ్ము దాసు, వట్టపు ఆశీర్వాదం, గద్దల కాశయ్య, ఆలంపల్లి వసంత, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలపల్లి గోపయ్య, సందాల బాబు, పరంగి సురేష్, సందాల బాలకృష్ణ, కోట ప్రసాదు, చంటి వెంకటేశ్వర్లు, కోట నడిపి సైదులు, కలమెల నాగయ్య, ప్రతాప్, బలుగూరి పౌలు, డీఎస్పీ మండల నాయకులు మల్లికార్జున మహారాజ్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మంద ఆంజనేయులు, కోట శేఖర్, పొట్ట పాకు సైదులు, నల్లి నాగరాజు, రాపోలు అవినాష్ తదితరులు పాల్గొన్నారు. పిలుపు: మాదిగల ఐక్యతను ప్రదర్శిస్తూ, అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాదిగ నాయకులు పిలుపునిచ్చారు.

## మిర్యాలగూడలో గ్రూప్-3 పరీక్షల కేంద్రాలు పరిశీలించిన సబ్-కలెక్టర్




మిర్యాలగూడ నవంబర్ 17 (నిజం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 2024 నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో పరీక్షల కోసం 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు అన్ని కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. మిర్యాలగూడ సబ్-కలెక్టర్ పరీక్ష కేంద్రాలను సందర్శించి, అక్కడి ఏర్పాట్లు మరియు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. సిబ్బందికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలు:1. నారాయణ జూనియర్ కళాశాల, జ్యోతి ఆసుపత్రి పక్కన, మిర్యాలగూడ2. కెవిఎన్ జూనియర్ కళాశాల, చర్చ్ రోడ్, మిర్యాలగూడ3. సాకేత జూనియర్ కళాశాల, హనుమాన్ పేట్, మిర్యాలగూడ4. శ్రీ చైతన్య పాఠశాల, కేశవనగర్ కాలనీ, వేంకటాద్రిపాలెం5. మహాత్మా జ్యోతిబా పూలే బిసి సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ %ద% జూనియర్ కళాశాల (గర్ల్స్), శ్రీనివాసనగర్, మిర్యాలగూడ6. సైనాప్ జూనియర్ కళాశాల, అశోక్ నగర్, మిర్యాలగూడ7. శ్రీ ప్రకాశ్ రెసిడెన్షియల్ స్కూల్, అవంతిపురం, మిర్యాలగూడ8. తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, అవంతిపురం, మిర్యాలగూడమిర్యాలగూడలో అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా సాగాయి. మరుసటి రోజుకు కూడా ఇదే తరహా సన్నాహాలు చేయడం జరుగుతుంది.

## సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి



మిర్యాలగూడ నవంబర్ 17 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి. మొత్తం 12 మంది లబ్ధిదారులకు 3,25,500 రూపాయల విలువగల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమం మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు ప్రాంతంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో జరిగింది.

ప్రత్యేక హాజరు:ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దామరచర్ల మాజీ జెడ్పిటిసి లలిత హతిరామ్ నాయక్, కౌన్సిలర్లు తిరుమలగిరి వజ్ర, భీమ్లు నాయక్, కేజేఆర్ కాలనీ తాజా మాజీ ఎంపీటీసీ వీర నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం ముఖ్యాంశాలు:1. సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడం.2. మహత్తర కార్యక్రమంగా చెక్కుల పంపిణీకి అందరూ ప్రశంసలు.3. సామాజిక సేవకు ప్రాధాన్యతనిచ్చిన ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి.

నిర్వహణ:ఈ కార్యక్రమం అట్టహాసంగా కొనసాగి, లబ్ధిదారుల నుండి కృతజ్ఞతలు పొందింది. "ప్రతీ అవసరమైన లబ్ధిదారుడికి సహాయం అందించడమే మా లక్ష్యం" అని ఎమ్మెల్సీ కోటిరెడ్డి పేర్కొన్నారు.

## సేవాదళ్ మండల అధ్యక్షులుకు నియామక పత్రాలు అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల



యాదగిరిగుట్ట,నవంబర్17(నిజంచెపుతాం)

ఆలేరు నియోజకవర్గంలో వివిధ మండలాలకు కాంగ్రెస్ సేవాదళ్ నూతన మండల అధ్యక్షులకు యాదగిరిగుట్ట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఈనెల 20వ తేదీన జరిగే కాంగ్రెస్ సేవాదళ్ శత వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు సేవాలాల్ కార్యకర్తలు ముందుండాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు,జాయింట్ సెక్రెటరీ సుబ్బురు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా రంగ ఆంజనేయులు, ఆలేరు మండల అధ్యక్షుడు గా సురేష్,మోటకొండూరు మండల అధ్యక్షుడు గా జార్తాల రాజు, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు గా ఉప్పునూతల రాజశేఖర్, రాజపేట మండల అధ్యక్షుడు గా రంగ భాస్కర్ గౌడ్,యాదగిరిగుట్ట టౌన్ అధ్యక్షుడు గా అంకం రాజులు నియామక పత్రాలు అందుకున్నారు.

## బైక్ అదుపుతప్పి కొత్తపేట గ్రామానికి చెందిన యాదగిరి మృతి






మిర్యాలగూడ నవంబర్ 17 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన గౌని యాదగిరి (59) నార్కెట్‌పల్లి-అద్దంకి రహదారిపై జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. ఈ ఘటన 16-11-2024 రోజున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, యాదగిరి తన గ్రామం నుండి మిర్యాలగూడకు టీఎస్05 ఎఫ్ యు1517 నంబర్ గల %ఱూ ఞూ% వాహనంపై ప్రయాణిస్తుండగా, మార్గమధ్యంలో కిష్టాపురం వద్ద మనీ శివ వాటర్ ప్లాంట్ సమీపంలో వాహనం అదుపుతప్పి నేలపై పడిపోయాడు.దీంతో అతని కుడి చెంపలు, ఎడమ మోకాలు గాయపడ్డాయి. అక్కడే ఉన్న వారు వెంటనే ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా మిర్యాలగూడలోని వర్షిత ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 17-11-2024 ఉదయం 3.09 గంటలకు యాదగిరి తుదిశ్వాస విడిచారు.మృతుడికి భార్య, కుమారుడు గౌని జనార్ధన్, ఒక కుమార్తె ఉన్నారు. ఈ విషయంలో కుమారుడు గౌని జనార్ధన్ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ప్రమాదంలో మృతి చెందిన యాదగిరి కుటుంబానికి ప్రభుత్వం నుంచి సహాయం అందించాలంటూ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నిమిషం నిబంధనతో గ్రూప్-3 పరీక్షను రాయలేకపోయిన అభ్యర్థులు

### ప్రభుత్వం నిర్వహించే అన్ని పరీక్షలకు నిమిషం నిబంధనలను ఎత్తివేయాలి........లింగంగౌడ్

మిర్యాలగూడ నవంబర్ 17 (నిజం న్యూస్)



నిమిషం ఆలస్యం నిబంధనను అధికారులు అమలు పరచడం వల్ల విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతున్నదని,ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదంటూ పరీక్షల నిర్వహణ సందర్భంగా విధిస్తున్న ఈ నిబంధన పలువురు విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలిపెట్టుగా మారుతున్నదని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు జరిగిన గ్రూప్-3 పరీక్షలో నిమిషం ఆలస్యం అయినందున చాలామంది విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారని,దేశంలో అత్యున్నతమైన యుపిపిఎస్సీ పరీక్షలకే ఈలాంటి నిబంధనలు లేవని అందుకు భిన్నంగా రాష్ట్రాలలో స్థానిక పరీక్షలకు వ్యవహరిస్తున్నారని,దీని వల్ల రాష్ట్రం వ్యాప్తంగా చాలా మంది పరీక్షలు రాయలేదని,వెంటనే ఈ నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు.

## గోదావరి జలాల తో నియోజకవర్గ ప్రజల కల సాకారం చేశా.. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



సైదాపూర్ చెరువు వద్ద గంగమ్మకు ప్రత్యేక పూజలు

యాదగిరిగుట్ట,నవంబర్ 17(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామ చెరువు పూర్తి స్థాయిలో నుండి అలుగు పోస్తున్నందున ఆదివారం చెరువు వద్ద ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గంగమ్మకు పసుపు, కుంకుమ,పూలు,హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సొంత ఊర్లో గంగమ్మకు పూజలు చేయడానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో సాగు, తాగునీటికి ఒకప్పుడు ప్రజలు అనేక ఇబ్బందులు పడే వారిని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని చెరువులు గోదారి జలలతో నింపడం జరిగిందన్నారు. దీంతో నియోజకవర్గ రైతులు ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, సైదాపురంమాజీ ఉపసర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి, శిఖ ఉపేందర్,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో నల్లమోతు భాస్కర్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించిన వివాహ వేడుక



మిర్యాలగూడ నవంబర్ 17 (నిజం న్యూస్)

హైదరాబాద్: ఈరోజు సరూర్ నగర్ లోని ప్రిన్సన్ కన్వెన్షన్ హాల్‌లో దామరచర్ల మండలం వాడపల్లి గ్రామం నివాసి అన్నేబోయిన వెంకటేశ్వర్లు గౌడ్ గారి కుమారుడి వివాహం అంగరంగ వైభవంగా బంధుమిత్రుల సమక్షంలో జరిగింది.ఈ సందర్భములో మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు మరియు బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి గౌరవ శ్రీ నల్లమోతు భాస్కర్ రావు గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి వీరకోటిరెడ్డి కుందూరు, ఆంగోతు లలిత హాతిరాం నాయక్, దారగన్ని వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, విశ్వనాథం, రమావత్ వినోద్ నాయక్, ఫయాజ్ మరియు అన్నబోయిన వెంకటేశ్వర్లు గౌడ్ గారి కుటుంబ సభ్యులు తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం సంతోషభరితంగా కొనసాగి, నవ దంపతులకు భవిష్యత్తులో సుఖ, సంతోషాల సమృద్ధి కావాలని భాస్కర్ రావు గారు ఆశీర్వదించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు



తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 17 నిజం చెపుతాం

తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన గుండగాని గోపాల్ గౌడ్ కుమారుడు గుండగాని వంశీ కృష్ణ గౌడ్ -శృతి వివాహ వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, డీజే ఎఫ్ సంగం జర్నలిస్టులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గునిగంటి యాదగిరి, గుండగాని శ్రీహరి, గుండగాని దుర్గయ్య, డిజెఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య మండల అధ్యక్షుడు గుండ గాని రాము కోశాధికారి ఇరుగు సైదులు షేక్ దస్తగిరి కొండగడుపున లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు .

## గుడెపుకుంట తండలో ఇంటి ఇంటి సర్వే





పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 17 నిజం చెబుతాం

మండల పరిధిలోని గూడెపుకుంట తండాలో ఇంటింటి సర్వే వేగవంతంగా జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ తెలిపినారు సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన తండా ప్రజలను కోరినారు ప్రతి ఒక్క కుటుంబం వారు అందుబాటులో ఉండి సహకరించాలని కోరినారు ఈ కార్యక్రమంలో తండాలోని ప్రజలు పాల్గొన్నారు.

# లగచర్ల ఘటనలో గిరిజనులను అరెస్ట్ చేయడం దారుణం

**బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనునాయక్**




నేరేడుచర్లనవంబర్ 17( నిజం చెపుతాం న్యూస్):

కొడంగల నియోజకవర్గం లగచర్లలో జరిగిన ఘటనలో గిరిజన రైతులను అరెస్ట్ చేయడం దారుణమని, వెంటనే వారిని విడిచిపెట్టాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడ్య శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.40లక్షల వ్యవసాయ భూమికి రూ.4 లక్షలకు ఇస్తామని చెప్పడంతో తిరగబడ్డారని అన్నారు. దాడి చేశారనే నేపంతో గిరిజన రైతులను అరెస్ట్ చేసి దారుణంగా కొట్టి జైలుకు పంపారని మండిపడ్డారు. 11 నెలల కాంగ్రెస్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి మాయమైందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు బానోత్ సాయి, బచ్చలకూరి నాగశేఖర్, నాగులవంచ వాసు, కొత్తనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధూపహాడ్ గ్రామంలో వరి పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన






పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 17 నిజం చెబుతాం:

మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం లో శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు వ్యవసాయ శిక్షణలో భాగంగా ధూపహాడ్ గ్రామంలో వరి పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన ఇన్ఫర్మేషన్ కార్నర్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వరి పంటను దెబ్బతీసే పసుపు పచ్చ పురుగు ఆశించి చీడపీడల నివారణ సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థినీలు మాట్లాడుతూ గ్రామంలో పెద్ద ఎత్తున పసుపు నట్టకు ప్రభావం కనిపించింది. ఈ కీటకం వల్ల వరి పంట ఉత్పత్తిలో తీవ్ర నష్టం ఏర్పడుతున్నట్లు గుర్తించారు.పూర్తి వివరాలతో కె వి కె కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎన్. సుగంధి ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తూ గ్రామ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో, విద్యార్థులు పసుపు నట్టకు గురించి రైతులకు వివరించివాటి లక్షణాలనుగుర్తించి, దెబ్బతినే లక్షణాలు మరియు నియంత్రణ చర్యలు గురించి వివరంగా తెలియజేసారు.వారు రూపొందించిన ఆకర్షణీయమైన చార్టతో రైతుల దృష్టిని ఆకర్షించి, పసుపు నట్టకు పై అవగాహన అవగాహన కల్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రైతు సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శిక్షణ పొందుతున్న విద్యార్థినీలు కె దిలీన, సానిహ, దివ్యశ్రీ, ప్రభ, గీతిక, లలిత, దుర్గా శ్రీ ,హరితిక, లలిత ,కీర్తన తదితరులు పాల్గొన్నారు...

# సిపిఎం జిల్లా తృతీయ మాసభలను జయప్రదం చేయండి




హుజూర్ నగర్. నవంబర్ 17 నిజం చెపుతాం

ఈనెల 29న సూర్యాపేటలో జరిగే సీపీఎం జిల్లా మహాసభ కు హాజరు కావాలని కోరుతూ ఆదివారం పట్టణం లోని 1, 3 శాఖలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను లు మాట్లాడుతూ... ఉద్యమాల పురిటిగడ్డ సూర్యాపేట పట్టణంలో నవంబర్ 29న జరుగు బహిరంగ సభ సిపిఎం పార్టీ 3వ జిల్లా మహాసభ నవంబర్ 30 డిసెంబర్ 1 తేదీల్లో ప్రతినిధుల మహాసభలు జయప్రదం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలైన మహిళలకు ఫ్రీ బస్సు ఉచిత విద్యుత్ మినహా రైతు భరోసా రైతు రుణమాఫీ మరియు పెన్షన్ పెంపు ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు అమలు చేయడంలో చిత్తశుద్ధి కనపడలేదన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ మహాసభ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దుగ్గి వేణు, ఇందిరాల శ్రీను, మాజీ వార్డ్ మెంబర్ దుగ్గి అన్నపూర్ణ, ఇందిరాల సైదులు, రాము, రేణుక, కల్పన, నాగమణి, వడ్లానపు వెంకటయ్య, శ్రీను, సావిత్రి, ఇందిరాల ప్రేమ్ , చిలకరాజు కోటయ్య, రేపాకుల కార్తీక్. తురకవీరయ్య శీలంవెంకన్న ఇంటితిరపయ్య అక్కమ్మ సావిత్రి మిన్నమ్మ .సుభద్ర తురక మట్టమ ప్రియాంక వెంకటమ్మ పాల్గొన్నారు

# వేములవాడకు రానున్న సీఎం... సభా ప్రాంగణం ఏర్పాట్ల పరిశీలన...!

**అధికారులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ సూచనలు.**



నవంబర్ 17 నిజం చెపుతాం

ఈ నెల 20వ తేదీన జిల్లా పర్యటనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా ఏర్పాట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదివారం సాయంత్రం పరిశీలించారు.వేములవాడ గుడి చెరువు ప్రాంగణంలో సీఎం సభా స్థలం, పార్కింగ్ స్థలం, అలాగే శ్రీ వేములవాడ రాజా రాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని ఎన్టీఆర్ గెస్ట్ హౌస్, ఆలయ ఈవో గెస్ట్ హౌస్ ను ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.

సభా ప్రాంగణం వద్ద, అలాగే దర్శనం ఇతర చోట్ల చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సలహాలు సూచనలు అందజేశారు. అన్ని పనులను వేగంగా పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాజన్న భక్తులకు కూడా దర్శనానికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఇక్కడ వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆర్డీవో రాజేశ్వర్, ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఆలయ ఈఈ రాజేష్, ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, ప్రోటోకాల్ పర్యవేక్షకులు జి అశోక్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**- ఉంగ్లం అలేఖ్య తిరుమల్**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 17 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్షద్వీప ఉత్సవం స్వామికి అభిషేకాలు అష్టోత్తరాలు పదునెట్టాంబడి పడిపూజ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విశేషంగా నిర్వహించారు ఆలయ కమిటీ అధ్యక్షులు బొల్లం పల్లి నగేష్ ప్రధాన కార్యదర్శి గురు స్వామి శ్రీ ముత్తు కృష్ణ గురుస్వామి పిలుపుతో వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్స్ కాగితాల లక్ష్మీనారాయణ గురు స్వామి మరియు ఉంగులం అలేఖ్య తిరుమల్ చేతుల మీదుగా నిర్వహించారు కౌన్సిలర్ శ్రీమతి అలేఖ్య తో విశేషంగా శ్రీలక్ష్మి మాతకు కుంకుమార్చన నిర్వహించారు వందలాదిగా వచ్చిన భక్తులతో క లక్షద్వీపోత్సవం నిర్వహించి అత్యంత వైభవంగా శ్రీ ధర్మశాస్త్ర సన్నిధిలో పదినెట్టాంబడి పూజలు ఆలయ పూజారి శ్రీ రమేష్ అయ్య వేద పండితుల బృందంతో అదనపు కార్యదర్శి గట్టు వెంకన్న మరియు ఆలయ కమిటీ సభ్యులు మరియు గురు స్వాముల వారి ఆధ్వర్యంలో నిర్వహించి వచ్చిన భక్తులందరికీ అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమంలో గురు స్వాములు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,నందిమల్ల అశోక్ చీర్ల జనార్ధన్ చీర్ల కృష్ణసాగర్ బంగారు అనిల్ రాము చెన్నయ్య స్వామి మరియు గురు స్వాములు మాల ద్వారా చేసిన అయ్యప్పలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# 108 సిబ్బంది పై దురుసుగా ప్రవర్తన మరియు అసత్య ప్రచారం

**- మా సేవలు ఎల్లవేళలా సహనంతో కూడిన సేవలు - ప్రోగ్రాం మేనేజర్ పాటి శివ కుమార్**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 17: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆపద్బాంధవులకు ఘోర అవమానం ఎదురైంది. శనివారం రోజున మహాదేవపూర్ మండల కేంద్రంలోని బాపిరెడ్డి (60 సంవత్సరాలు) కి గుండెపోటు రావడంతో 108 కి సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న అంబులెన్స్ సిబ్బంది తక్షణమే స్పందించి హుటాహుటిన బయలుదేరి క్షతగాత్రునికి ఫోన్ చేస్తూ పేషెంట్ కండీషన్ ఎలా ఉంది మేము బయలుదేరి వస్తున్నాం, మార్గ మధ్యలోనే ఉన్నాం, అని అని ఫోన్ లో 108 సిబ్బంది మర్యాదగా సమాధానం చెప్పగా, ఫోన్ లో మాట్లాడిన వ్యక్తి మేము మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి కారులో బయలుదేరాము మీకు ఎదురుగా వస్తున్నాం అని సమాధానం చెప్పగా, సరే అనే వరకు సంభాషణ జరిగిపోయింది. అప్పటికి వేగంగా వెళ్తున్న అంబులెన్స్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరం వెళ్ళగానే ఎదురుగా వచ్చిన పేషెంట్ కారు, కారులో ఉన్న బాధితులు వాహనాన్ని అపి 11:21 సమయానికి వచ్చిన కేసుని 4 నిమిషాల వ్యవధిలోనే చేరుకొని అందులో పేషెంట్ ని ఎక్కించారు. వెంటనే ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన ఈఎంటి వెంటనే పేషెంట్ కి బిపి, గ్లూకోజ్ స్థాయి, నాడి వేగాన్ని పరిశీలించి వేగవంతమైన ప్రాణవాయువును అందించి, సీపీఆర్ చేస్తూ అంబులెన్స్ లో కన్నా మెరుగైన వైద్యం కోసం జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో ఆసుపత్రి ఆవరణలోకి అంబులెన్స్ చేరుకునే లోపే అంబులెన్స్ వెనకాలే వచ్చిన కారులోని వ్యక్తులు మరియు అంబులెన్స్ లో పెసెంట్ తో ఉన్న వ్యక్తులు ఇక్కడికి ఎందుకు తీసుకెళ్తున్నారు. మమ్మల్ని ప్రయివేటు ఆసుపత్రికి అనగా.. వరంగల్ కి తీసుకెళ్లండి అని అనగా, దానికి గాను ఈయంటీ మీకు మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇచ్చిన రిఫరల్ క్లిప్ లో ఇంతకన్నా పెద్దాసుపత్రికి తీసుకెళ్లండి అని మాత్రమే ఉంది, మా సంస్థ నియమ నిబంధనలు ప్రకారం మాకు ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లే అనుమతి లేదు అని, గుండెపోటు వ్యక్తి కనుక అత్యవసర ఆధునిక వేగవంతమైన సేవల కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కాలేజి తీసుకెళ్తే అక్కడ గుండె వేగం, ఈసీజీ, టూడి ఇకొ వంటి స్క్రీనింగ్ టెస్టులు చేస్తారు.ఇక్కడ వైద్యం అందిన తర్వాత అవసరమైతే ఇక్కడి నుండి వరంగల్ ఎంజీఎం, లేదా హైదరాబాద్ కి తీసుకెళ్తామని అని పేసేంట్ తో ఉన్నవాళ్లకు వివరించినప్పటికి వారు ఒప్పుకోకపోగ అప్పటికే క్రోపాదిక్తులైన పేషెంట్ తరుపున బంధువులు అంబులెన్స్ సిబ్బందితో ఆ మర్యాదగా బూతు మాటలు వదిలెయ్యడమే కాక, దురుసుగా ప్రవర్తించారు 108 సిబ్బంది పై, ఇట్టి విషయం




తెలుసుకున్న జిల్లా కో ఆర్డనేటర్ మెరుగు నరేష్ క్షణాల్లో ఘటన స్థలానికి చేరుకొని ఎంజీఎం కి పంపిస్తాం అని మాట్లాడిన జిల్లా మేనేజర్ నరేష్ పై దూర్చుగా ప్రవర్తించి అనారాని మాటలు వదిలేసి, మీ మీద జిల్లా కలెక్టర్, మంత్రికి ఫిర్యాదు చేస్తాం అని అమర్యాదగా మాట్లాడారు. అంబులెన్స్ కి సమాచారం వచ్చిన క్షణాల్లో స్పందించిన అంబులెన్స్ సిబ్బంది డ్రైవర్, టెక్నిషియన్, జిల్లా మేనేజర్ తో మీ అంబులెన్స్ లు సమయానికి రావు, జిల్లాలో అంబులెన్స్ లు లేవు అని 40 నిమిషాలు పడుతుందా అని జిల్లా మేనేజర్ తో గొడవకు దిగిన పేషెంట్ బంధువులతో మేనేజర్ మాట్లాడుతూ మీరు సమాచారం ఇచ్చిన 16 నిమిషాల్లోనే ఇదంతా జరిగింది అని సంబంధిత వివరాలు చూపెట్టిన గొడవకు దిగిన రోగి బంధువులు అంబులెన్స్ లోని రోగిని తీసుకెళ్లి వాళ్ళ కారులోనే తీసుకెళ్లి నానా హంగామా చేసి 108 సిబ్బందికి అవమానం చేసిందే కాక, విధులకు ఆటంకం కల్పించి అసత్య ప్రచారం చేశారని, ఆపదలో ఆదుకునే మమ్మల్ని తీవ్ర మనోవేదనకు గురి చేశారని గోడుని చెప్పుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పాటి శివ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు మా సేవలు ఎల్లవేళలా వంద శాతం సహనంతో కూడిన సేవలు మాత్రమే ఉంటాయని తెలిపారు.

# గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 17 (నిజం చెపుతాం) జిల్లాలో 31 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-3 పరీక్ష.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందిసెక్షన్163 బి ఎన్ ఎస్ ఎస్ (144సెక్షన్)అమలు.గ్రూప్ -3 రాత పరీక్షలకు సంబంధించి వనపర్తి జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పరిశీలించారు.పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పరిశీలించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మరియు పాఠశాల,రాజపేట్ గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల,కొత్తకోటలో నివేదిత జూనియర్ కళాశాల.బెస్ట్ గ్రామర్ హై స్కూల్,తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లా కేంద్రంలో మొత్తం 31 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ ఇలాంటి అవార్జింగ్ సంకటన జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, కొత్తకోట సీఐ, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం...

**- ప్రజా పోరాటాలతోటే సమస్యలు పరిష్కారం...**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య...**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 17(నిజం న్యూస్ ) ప్రజా సమస్యలు పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) చెన్నారావుపేట,నెక్కొండ, పర్వతగిరి మండల ఏరియా మహాసభను కామ్రేడ్ మొగులోజు శారద,పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య హాజరై మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి బడా కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాసు ప్రభుత్వ ఆస్తులను అమ్మడం కోసం ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు, దేశంలో విద్య, వైద్యం, ఉపాధి పైన దృష్టి పెట్టకుండా ప్రజలపై భారాలు మోపేవిధంగా, నిత్యవసర ధరలు విపరీతంగా పెంచుతుందని ఆయన అన్నారు, పెట్రోల్,డీజిల్,గ్యాస్ రేట్లు విపరీతంగా పెంచుతూ ఎన్నికలు వచ్చిన సందర్భంలో నామమతరంగా తగ్గించడంతో ప్రజలను మభ్యపెడుతూ పరిపాలన సాగిస్తుందని ఆయన అన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆయన అన్నారు, రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో విఫలమైందని ఆయన అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు,ప్రజా పోరాటాలతోటే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజా పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపల్లి బాబు, భూక్య సమ్మయ్య,కోరబోయిన కుమారస్వామి, మండల కార్యదర్శి నమిండ్ల స్వామి,బిల్లా భూపాల్ రెడ్డి, ఏనుగుతల నరేష్, మం,ఐలయ్య, బొడ్డు రవి, మాదాసి యాకూబ్,కుక్కల సదయ్య, జన్నురమేష్, కంకర నర్సమ్మ, మొగిలి జనార్ధన్ రెడ్డి, పెరుమాళ్ళ అమరేందర్ రెడ్డి, కుక్కల సతీష్, పోగుల అశోక్, చింత కింది వెంకన్న, లింగాల మల్లయ్య, ఉంగ్రాతి రాజు,చినురి యాకయ్య,



కంకల అశోక్, కడిదల కట్టయ్య, మేకల రాజు, నమిండ్ల రవీందర్,కోరే చంద్రకళ,ఏ. మంజుల,కుక్కల రాజు,బోయిని రాజు, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మేఘన్న అభయ హస్తం ఆర్థిక సాయం అందజేత



రేవల్లి మండల రిపోర్టర్ 17 (నిజం చెపుతాం) గొల్లపల్లి గ్రామంలో పగడాల బారెమ్మ భర్త నర్సింహా అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని ఉమ్మడి మండల ఇంచార్జ్ సత్యశీలా రెడ్డి ద్వారా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లాగా బారెమ్మ కుటుంబానికి మేఘన్న అభయ హస్తం ద్వారా 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నవంబర్ 17 (నిజం చెపుతాం న్యూస్) బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మరియు బాన్సువాడ గ్రామీణ, బీర్కూర్ , నస్రుల్లాబాద్ మండలాల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 181లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన లితెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి మరియు బాన్సువాడ పట్టణ,బాన్సువాడ గ్రామీణ ,నసురుల్లాబాద్,బీర్కూర్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, లబ్ధిదారులు మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలుబాన్సువాడ పట్టణంలోని 28 మంది లబ్ధిదారులకు రూ.28,03,248/-బాన్సువాడ గ్రామీణ మండలం 36 మంది లబ్ధిదారులకు రూ.36,04,176/-బిర్కూర్ మండలం



51మంది లబ్ధిదారులకు రూ.51,05,916/-నసురుల్లబాద్ మండలం 66 మంది లబ్ధిదారులకు రూ.66,07,656/- మొత్తం 181 లబ్ధిదారులకు రూ.1 కోటి 81లక్షల 20వేల 996/- రూపాయలు

# 24న డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం

**- మల్లెపు కరాటే గోపాల్**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 17 (నిజం చెపుతాం)తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు ఆదేశాల మేరకు నవంబర్ 24న వనపర్తి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ జనరల్ బాడీ నిర్వహించనున్నట్లు వనపర్తి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మల్లెపు కరాటే గోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణలో కరాటేకు గుర్తింపు తేవడం కోసమే సమావేశ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఎమ్మెల్సీ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అధ్యక్షుడు, మహేష్ కుమార్ గౌడు ఆధ్వర్యంలో కరాటేకు స్పోర్ట్స్ లో భాగంగా గుర్తించేందుకు ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ స్టేట్స్ స్పోర్ట్స్ సభ్యులు ఒకరు అబ్జర్వర్ గా పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ కరాటే మాస్టర్ లతో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి కమిటీలను ఎన్నుకోనున్నట్లు తెలిపారు. కాబట్టి స్పోర్ట్స్ అథారిటీ పరిధిలోకి కరాటేను చేర్చాలని డిమాండ్ చేస్తూ ఏర్పాటు చేయనున్న ఈ సమావేశానికి వనపర్తి జిల్లాలోని కరాటే మాస్టర్లు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశాన్ని వనపర్తి జిల్లా కేంద్రంలోని రామాలయం దగ్గర ఉన్న రెయిన్బో పాఠశాలలో నిర్వహించనున్నామని తెలిపారు. ఇతర సమాచారం కోసం కరాటే మాస్టర్లు 9490939797 నెంబర్ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# ప్రభుత్వ విద్యావ్యవస్థతోనే పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు

**- హైదరాబాద్ మెట్రోపాలిటన్ జలమండలి మేనేజర్ సంతోష్ కుమార్**

సంగా రెడ్డి. నారాయణ ఖేడ్.ప్రతినిధి నవంబర్ 17 ( నిజం చెపుతాం ) ప్రస్తుత సమాజంలో అత్యున్నత స్థాయిలో ఉన్న అధికారులంతా ప్రభుత్వ బడుల్లోనే చదివారని అలాంటి ప్రభుత్వ బడులు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందిస్తుందని హైదరాబాద్ మెట్రోపాలిటన్ జలమండలి మేనేజర్ సంతోష్ కుమార్ అన్నారు.ఆదివారం నాడు జడ్.పి.హెచ్.ఎస్ నారాయణఖేడ్ పాఠశాల క్రీడాకారులను ప్రోత్సహించుటకు గాను కబడ్డీ ఖో ఖో వాలీబాల్ 80 మంది క్రీడాకారులకు లక్ష రూపాయల విలువగల స్పోర్ట్స్ డ్రెస్ లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో తన తల్లి కళావతి మొదటి విద్యార్థిగా పదవ తరగతి తర్వాత ఇదే పాఠశాల ఉపాధ్యాయురాలుగా పనిచేయడం అలాంటి పాఠశాలకు నా వంతు సహకారం అందించడం అదృష్టం అన్నారు. గత కొంతకాలంగా ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మన్మథ కిషోర్, చంద్రశేఖర్ ఆచార్యుల విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం మౌలిక వసతుల సదుపాయన కోసం వారు చేస్తున్న కృషిని అభినందిస్తున్నానన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలోనే ఈ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని ప్రతి ఒక్కరు ఈ ప్రభుత్వ బడి అభివృద్ధి కోసం విరివిగా దాతలు ముందుకు రావాలని వారు కోరారు. సమీప భవిష్యత్తులో తనవంతుగా మరోసారి పాఠశాలకు తన సహాయ సహకారాలు



అందిస్తానన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి పూర్వ ఉపాధ్యాయురాలు కళావతి విద్యార్థుల కోసం ?5వేల నగదును అందజేసి పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు తెచ్చుకున్న విద్యార్థులకు తనవంతు సహకారాన్ని అందిస్తానన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మన్మథ కిషోర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్రావు సభ్యులు చంద్రశేఖర్ ఆచార్య, జైపాల్ రెడ్డి, రాజయ్య, రాజశేఖర్, సంగ్రామ్ గురునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్



బుగ్గారం నవంబర్ 17 (నిజం చెపుతాం) జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం సిరివంచకోట వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ధర్మపురి మార్కెట్ కమిటీ చేర్మెన్ చిలుముల లావణ్య -లక్ష్మణ్ ప్రారంభించారు ఈ కార్యక్రమం లో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ నర్సింహులు , డైరెక్టర్లు,కాశెట్టి రాజు, రఫీయొద్దీన్,మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్స గౌడ్, ఓయూ జేఏసీ నాయకులు కండ్లే మదన్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చిట్ల విజయ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దనవేణి శంకర్,బిర్పూర్ తిరుపతి,వెల్గొండ మాజీ సర్పంచ్ గాదె తిరుపతి,సింగల్ విండో డైరెక్టర్ పెరుక రమేష్,మరిపెల్లి రవీందర్ రెడ్డి,గాజుల సత్తయ్య ,గైని శ్రీను,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడేపు లింగన్న,అంజిత్,సమీద్,అహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 17 (నిజం చెపుతాం)ఆదివారం గ్రూప్-3 పరీక్షల సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని అనూస్ హై స్కూల్, ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజ్, నర్సింగాయ పల్లి లోని డిగ్రీ కాలేజ్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి సందర్శించారు. పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఎవరినీ మొబైల్ ఫోన్ అనుమతించవద్దని, పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్ లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.గ్రూప్-3 పరీక్ష కోసం జిల్లాలో మొత్తం 31 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. పేపర్ 1 పరీక్ష కోసం మొత్తం 8,312 మంది అభ్యర్థులు జిల్లాలో పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా.. 4,612 మంది హాజరయ్యారన్నారు. 3,700 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు అయినట్లు గ్రూప్-3 పరీక్ష రీజనల్ కోఆర్డినేటర్ రామ్ నరేష్ యాదవ్ తెలిపారు.పేపర్ 2 పరీక్షకు 4611 మంది హాజరయ్యారన్నారు. 3,701 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు అయినట్లు తెలిపారు.ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు...

నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి నవంబర్ 17(నిజం చెపుతాం)భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నారాయణఖేడ్ నియోజకవర్గ యువ నాయకుడు నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారి విరాభిమాని యువ నాయకుడు చింటూ నరేశ్ గౌడ్ గారి జన్మదినం సందర్భంగా ఆదివారం నారాయణఖేడ్ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ జడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్, విట్టల్ రావు పటేల్, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ,నాయకులు లక్ష్మణ్ నాయక్,శ్రీకాంత్ రెడ్డి, మల్గొండ, సంతోష్ కుమార్, దత్తు కురుమ, దస్తగిరి,ప్రశాంత్ సాగర్, మహేందర్ గౌడ్, ప్రసాద్,జ్ఞానేశ్వర్, ప్రమోద్ గౌడ్, ప్రశాంత్, పాండు, శ్రీకాంత్ గౌడ్, హరీష్ గౌడ్, ప్రశాంత్ గౌడ్,నర్సింలు తదితరులు ఉన్నారు.



## జగిత్యాల జిల్లా మున్నూరు కాపు యువత ఉపాధ్యక్షులుగా పూదరి రమేష్



వెల్గటూర్ నవంబర్ 17(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామానికి చెందిన పూదారి రమేష్ మున్నూరు కాపు సంఘం తెలంగాణ మరియు మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యాలయంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు యువత అధ్యక్షులు మొగిలి సతీష్ ఆదేశాల మేరకు మున్నూరు కాపు యువత జిల్లా ఉపాధ్యక్షులుగా పూదరి రమేష్ ని నియమిస్తూ హైదరాబాద్ హబ్సిగూడ లోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్ర సంజీవ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మెట్ల నిర్మాణం వద్దు - అండర్ బ్రిడ్జి నిర్మాణం ముద్దు...

**- అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం మండల వాసుల ఎదురుచూపు...**

**- పాదచారుల కష్టాలు తీరేదెప్పుడో.....**

**- రైల్వే ట్రాక్ దాటడానికి అగచాట్లు.**

**- తీవ్ర ఇబ్బందులు పడుతున్న మహిళలు, వృద్ధులు.**

**- మెట్ల నిర్మాణం వలన ఉపయోగం అంతంత మాత్రమే...**

బోనకల్ : నవంబర్ 17. నిజం చెపుతా%శీ%:సంవత్సరంలో బోనకల్ మండల కేంద్రంలో వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై రైల్వే బ్రిడ్జి నిర్మాణం వలన మండల కేంద్రం రెండు ముక్కలుగా చీలిపోయింది.రైల్వే గేట్ కు ఉత్తరం వైపు ఉన్న 18 గ్రామాల ప్రజలు మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, ఐకెపి కార్యాలయం వివిధ బ్యాంకులు కు వెళ్లాలంటే రైల్వే గేట్ దాటి వెళ్లవలసి వస్తుంది. ఇటీవల 3వ రైల్వే లైన్ నిర్మాణం చేపట్టుతున్న నేపథ్యంలో రైల్వే శాఖ వారు రైల్వే ట్రాక్ ఇరువైపులా రాకపోకలు కొనసాగకుండా ఇనుప జాలిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ జాలి నిర్మాణం పూర్తయితే రైల్వే ట్రాక్ పై అటు నుండి ఇటుగా ఇటు నుండి ఇటుగా రాకపోకలు పూర్తిగా నిషేధించబడతాయి. అలా జరిగితే పాదచారులు కూడా రెండు కిలోమీటర్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి మీద నుండి నడిచి వెళ్లవలసి వస్తుంది. మండల కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం జరిగితే



పాదచారులకు, వాహనదారులకు ప్రయాణ సులభతరంగా ఉంటుందని, రైల్వే ఓవర్ బ్రిడ్జికి మెట్ల నిర్మాణం జరిగిన కానీ మహిళలు వృద్ధులు మెట్లు ఎక్కటానికి ఇబ్బందులు పడతారని, మెట్ల నిర్మాణం వలన ఉపయోగం అంతంత మాత్రమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామరెడ్డి కు, రైల్వే జీఎం కు పలుమార్లు మండలవాసులు స్థానికులు వినతిపత్రం ఇవ్వటం జరిగినది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అండర్ బ్రిడ్జి నిర్మాణం పై దృష్టి పెట్టి త్వరగతిన అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకొని తమ కష్టాలు తీర్చాలని పలువురు కోరుకుంటున్నారు.

## ధర్మపురి నియోజకవర్గ మున్నూరు కాపు యువత ఇంచార్జ్ గా సోంశెట్టి రమేష్



వెల్గటూర్ నవంబర్ 17(నిజం చెపుతాం ) ఉమ్మడి వెల్గటూర్ మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన సోంశెట్టి రమేష్ మున్నూరు కాపు సంఘం తెలంగాణ మరియు మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యాలయంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు యువత అధ్యక్షులు మొగిలి సతీష్ ఆదేశాల మేరకు మున్నూరుకాపు యువత ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ గా సోంశెట్టి రమేష్ నియమిస్తూ హైదరాబాద్ హబ్సిగూడ లోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్ర సంజీవ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు, ఎటుపాయే

**- పేరు ఒక్కడిది పెత్తనం ఒక్కరిది నిరుపేదలకు అభివృద్ధి ఎక్కడ**

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు గుర్రం అచ్చయ్య డిమాండ్.**

తిరుమలాయపాలెం నవంబర్ 17 నిజం చెపుతాం న్యూస్ కెసిఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలను చేసింది. 6 గ్యారంటీలు ఇంకా ఎన్నో హామీలు మేనిఫెస్టోలో ఇచ్చింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కావస్తున్న ఇప్పటివరకు 6 గ్యారంటీలు అమలు చేయలేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య విమర్శించారు. పిండిప్రోలు గ్రామంలో డివిజన్ నాయకుడు పులుగుజు వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ లో గుర్రం అచ్చయ్య మాట్లాడుతూ అరులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని. వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయల జీవనభృతి వెంటనే అమలు చేయాలని. రైతాంగ రుణాలు రద్దు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని. అరులైన వారందరికీ ప్రభుత్వ వాగ్దాన ప్రకారం 4016 ఇవ్వాలని. ఇళ్ల స్థలాలు. ఇండ్లు 10 లక్షలు ఇవ్వాలని. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్గారంటీలు అమలు అయ్యేంతవరకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య. జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు. ఏఐపీకేఎస్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు. ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. అరుణోదయ రాష్ట్ర నాయకుడు ఆరంపల వెంకన్న. మండల నాయకులు మీగడ సత్యం. గో కినపల్లి సరోజన. జయమ్మ. పద్మ.




వెంకటమ్మ. నరేష్. నరసయ్య. మాజీ ఎంపీటీసీ తమ్మి వెంకటేశ్వర్లు. సైదులు. వీరబాబు. మల్లయ్య. నరేష్. చిరంజీవి. రామారావు తదితరులు పాల్గొన్నారు

## తల్లాడ హెడ్ క్వార్టర్ లో బహుజన సేవా సమితి ఆఫీస్ ఓపెనింగ్



తల్లాడ తల్లాడ నవంబర్ 17 (నిజం చెప్తాం) ఈరోజు తల్లాడ మండలం తల్లాడ లో బహుజన సేవాసమితి ఆఫీసు మోదుగు బాలకృష్ణ చేతుల మీద ఆఫీస్ ఓపెనింగ్ చేయడం జరిగినది ఈ యొక్క ఆఫీస్ ఓపెనింగ్ కి ముఖ్య అతిథులుగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షురాలు శ్రీమతి ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇన్చార్జ్ చిన్న ఏసు వైరా మార్కెట్ మాజీ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి దశరథ నాయక్ శ్రీనివాసరావు బాబురావు లాజరు సురేష్ అయ్యగారు తెలంగాణ ఉద్యమకారులు మోదుగ ఆశీర్వాదం ప్రేమ్ సురేష్ ప్రసాద్ వెంకటేశ్వర్లు జమలయ్య స్టాలిన్ తదితరులు పాల్గొనడం జరిగినది అదేవిధంగా ఈరోజు ఆఫీస్ ఓపెనింగ్ కావడం మరియు బహుజన సేవా సమితి జిల్లా అధ్యక్షుడిగా పగడాల లచ్చిరెడ్డిని మరియు బహుజన సేవా సమితి మండల అధ్యక్షుడిగా బోనాసి శ్రీనివాసరావును ఎంపిక చేయటం జరిగినది అదేవిధంగా బహుజన సేవా సమితి అధ్యక్షులు ఫౌండర్ మోదుగు బాలకృష్ణ సమాజంలో వృద్ధులకు వికలాంగులకు అనాధలకు బట్టలు పంపిణీ గమనించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారు బాలకృష్ణకు ఈరోజు సన్మానం చేయడం జరిగినది

## ఇర్విన్ నూతన విశ్వబ్రాహ్మణ,మనుమయ సంఘం ఏకగ్రీవ ఎన్నిక

మాడ్గుల నవంబర్ 17 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని ఇర్విన్ విశ్వబ్రాహ్మణ,మను మయ సంఘం మండల విశ్వబ్రాహ్మణ,మనుమయ సంఘం ముఖ్య సలహాదారుడు ఇర్వింటి భూపేష్ చారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కాసోజు విశ్వరూప చారి, ఉపాధ్యక్షులుగా ఇర్వింటి శ్రీనివాసచారి,కోశాధికారిగా మహేశ్వరం జంగా చారి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాసోజు మహేంద్ర చారి సలహాదారులుగా ఇర్వింటి రాఘవాచారి,ముకురోజు బ్రహ్మచారి, ఇర్వింటి నరసింహ చారి,గౌరవ అధ్యక్షులుగా కాసోజు జంగా చారి,ఇర్వింటి యాదయ్య చారి, ప్రచార కమిటీ అధ్యక్షులు ముకురోజు చంద్రయ్య చారి,కార్యవర్గ సభ్యులు ఇర్వింటి కృష్ణమాచారి,ఇర్వింటి బ్రహ్మచారి,మహేశ్వరం శేఖరా చారి,కాసోజు రాకేష్ చారి. అదేవిధంగా కనకదుర్గమ్మ గుడి చైర్మన్ గా ఇర్వింటి యాదయ్య చారి, అధ్యక్షులుగా,పూజారిగా కాసోజు కనకాచారి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా విశ్వబ్రాహ్మణ యువజన సంఘం అధ్యక్షులుగా కాసోజు జనార్ధన చారి,ఉపాధ్యక్షులుగా ఇర్వింటి సాయి చారి,ఇర్వింటి



శివ,ఈశ్వర్ సలహాదారులుగా కాసోజు రాకేష్ చారి,ముకురోజు యుగేంద్ర చారి,కోశాధికారిగా కాసోజు పరిపూర్ణాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇర్వింటి సుశీల్ చారి,కార్యవర్గ సభ్యులుగా ముకురోజు నాగ రాజు చారి,ఇర్వింటి శివ, ఇర్వింటి సాత్విక్ చారి,కాసోజు తరుణ్ చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రజాసంకల్ప పాదయాత్ర రూట్ మ్యాప్ కరారు

**– టి.ఆర్.ఎస్. (డి) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



భద్రాచలం నవంబర్ 17 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ మేధావుల సూచన మేరకు ప్రజా సంకల్ప పాదయాత్ర రూట్ మ్యాప్ ఖరారు అయినది. తెలంగాణ మేధావులు, నిపుణులు సూచించిన ప్రకారం జనవరి 17న ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రారంభమై ఆగస్టు 17వ తేదీన ముగుస్తుంది.ప్రజా సంకల్ప పాదయాత్ర జనవరి 17వ తేదీన భద్రాచలం రామాలయంలో పూజల అనంతరం భద్రాచలం నుండి ప్రారంభమై హైదరాబాద్ చిలుకూరి బాలాజీ టెంపుల్ తో ముగుస్తుంది ప్రజా సంకల్ప పాదయాత్ర తెలంగాణ ప్రజల ఆశయాల కోసం, ఆశల కోసం,ఆకాంక్షల కోసం ఏర్పడినది.ప్రజా సంకల్ప పాదయాత్రలో నిరుద్యోగుల బాధలు వింటాంరైతుల కష్టనష్టాలు, బాధలువింటాంకార్మికుల కష్టాలు వింటాం.కర్షకుల కష్టాలు వింటాం ఉద్యమకారుల కష్టాలు వింటాం అవ్వ తాతల బాధలు వింటాం అక్క చెల్లెళ్ల బాధలు వింటాం కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతినిఎండగడతాండబల్ బెడ్ రూమ్ ఇళ్లలోజరిగిన అవినీతిని ఎండగడతాందళిత బంధు హామీలు ఏమైనవి ఎండగడతాం సబ్బండ వర్గాల ప్రజలకు ఎస్సీ ఎస్టి,బిసి,మైనారిటీ, అగ్రవర్ణ పేదలకు జరిగిన అన్యాయంపై, తెలంగాణ విధ్వంశానికి గురైన విధానంపై ప్రజా సంకల్ప పాదయాత్ర కొనసాగుతుందని పార్టీ అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.తెలంగాణ కోసం అమరులైన1300 కుటుంబాలను ప్రజాసంకల్ప పాదయాత్రలో కలుస్తాం భవిష్యత్తులో వారికి జరగాల్సిన న్యాయంపై పోరాడుతాంతెలంగాణ ఉద్యమకారులతోపాటు, అమరులైన1300 మంది విద్యార్థుల కుటుంబాలను కలిసే విధంగా, వారిని పరామర్శించే విధంగా తెలంగాణ రక్షణ సమితి ప్రజాసంకల్ప పాదయాత్ర ఉండబోతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు

## తాళ్లూరి పంచాక్షరయ్యా చారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలోపాఠశాల యానం బైల్ విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీ



భద్రాచలం నవంబర్ 17 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాల్వంచ మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జెడ్.పి.హెచ్. ఎస్.యానం బైల్ లో తాళ్లూరి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు తానా మాజీ అధ్యక్షుడుశ్రీమతి తాళ్లూరి నీలిమా జయ శేఖర్ దంపతుల సౌజన్యంతో వారి తండ్రి గారైనాతాళ్లూరి పంచాక్షరయ్యా మాట్లాడుతూ ఎవ్వరి జీవితం అయినా స్థాయి, స్థానం మారాలంటే అది చదువుతోనే సాధ్యం అని, మంచి చదువులు చదివి మంచి సమాజాన్ని నిర్మించాలని, గొప్ప వాళ్ళు అవ్వాలని కోరుతూ దూరం నుండి పాఠశాలకు వెళ్ళే విద్యార్థినిలకు 12 సైకిళ్లను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ మాజీ ఎం.పి.టి.సి అధ్యక్షుడుశ్రీమతి వల్లూరుపల్లి వంశీ కృష్ణ వారి సతీమణి విజయ రేణుక, పాల్వంచ ప్రాంతానికి సుపరిచితులైనా డాక్టర్.టీ.వీ రామ్ సతీమణి శ్రీమతి సుజాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,బి ప్రకాశరావు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు, తుమ్మలపల్లి రామారావు,తాళ్లూరిఛారిటీ ట్రస్ట్ వారితో మాట్లాడి 12 సైకిళ్ళు ఇప్పించుటకు సంధానకర్తగా వ్యవహరించారు, పాఠశాల సిబ్బంది శ్రీమతి ఉమారాణి,సాగర్ ఫణి,విజయ్ బాబు,అంబ్రికా జాదవ్,వెంకటేశ్వర్లు, సర్కార్, చిటికెనవెంకటరమణ ,స్వరూప, డి.ఎన్.ఎఫ్.కో ఆర్డినేటర్ తుక్కాని శ్రీనివాస రెడ్డి మరియుపిల్లల తల్లీ తండ్రులు పాల్గొన్నారు.

## గాంధీభవన్లో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ సభ్యుల ముఖ్య సమావేశం





నాంపల్లి నవంబర్ 17 ఆదివారం ( నిజం చెపుతాం న్యూస్ ) గౌరవనీయులు ప్రొఫెషనల్ కాంగ్రెస్ పార్టీ నేషనల్ చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి హైదరాబాద్ గాంధీ భవన్ లో విచ్చేయడం జరిగింది మహమ్మద్ బషీరుద్దీన్ ఏఐపీసీ మెంబర్ మరియు మహమ్మద్ గౌస్ ఉద్దీన్ పూల బొకేస్ ఇచ్చి స్వాగతం పలికారు తెలంగాణలో ఉన్న ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్స్ తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ఇంపార్టెంట్ ఇష్యూస్ గురించి చర్చించడం జరిగింది అలాగే తెలంగాణలో ఉన్న ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్స్ కు ఐడి కార్డు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలోకార్తీక్ రెడ్డి సికింద్రాబాద్ చైర్మన్, సయ్యద్ ఖలీల్ సైఫుల్ల,ప్రవీణ్,రఘు, మహమ్మద్ అజీజ్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## కుల గణన పై అపోహలు నమ్మొద్దు

**- మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్.**



మాడ్గుల నవంబర్ 17 (నిజం చెపుతాం):ప్రజా సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి కుల గణన సర్వే కార్యక్రమంపై ప్రజలు ఎలాంటి ఆందోళన చెంది లేని పోని అపోహలకు గురి కాకూడదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎలాంటి భంగం వాటిల్లదని ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన సందేశాలను వెలిబుచ్చారని మాడ్గుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్ అన్నారు.రిజర్వేషన్ కోటా పెరుగాలన్నా దామాషా ప్రకారం బడ్జెట్ రావాలన్నా, పిల్లలకు చదువులో వాటా శాతం కావాలన్నా సబ్బండ వర్గాల కులగణన కీలకమైన అంశం అని ఆయన అన్నారు.వారు మాడ్గులలో మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్యతో కలిసి కుల గణన సర్వే కార్యక్రమంలో పాల్గొని పేర్లు నమోదు చేయించారు. సంబంధిత వివరాలను చాలా ప్రతిష్టాత్మకంగా,పటిష్టంగా నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు.దరఖాస్తులపై కోడ్ నం లు ఉన్నందున, వివరాలు నమోదు చేసే సమయంలో తప్పులు దొర్లే ప్రమాదం ఉందని, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుని ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పని చేయాలని, అన్ని కులాల ప్రజలకు అన్ని రంగాల్లో సమ న్యాయం జరిగేలా చొరవ చూపాలని కోరారు.

## పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మసున అశోక్ ఎన్నిక



మాడ్గుల నవంబర్ 17 (నిజం చెపుతాం): రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యవర్గంలో మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి గ్రామానికి చెందిన మస్న అశోకును ఉపాధ్యక్షులుగా ఎన్నుకొని నియమాపక పత్రం అందజేశారం. నూతన కార్యవర్గానికి సహకరించిన జిల్లా పద్మశాలి లందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నూతన పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులతోపాటు జిల్లా పద్మశాలి లందరు పాల్గొన్నారు.

## వ్యవసాయా మోటార్లకు,పేదల ఇండ్లకు ఉచిత కరెంటు లేకుండా చేయాలని బిజెపి,మోడీ ప్రభుత్వం కుట్రలు




మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ : 17 (నిజం చెపుతాం)బొగ్గు బ్లాక్ ల వేలం పాట రద్దుచేసి సింగరేణి సంస్థకే బ్లాక్ లను కేటాయించాలని చెన్నూరులో సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి,మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో ఉన్న బొగ్గు పరిశ్రమను ప్రైవేటు కార్పొరేటర్ సంస్థలకు ఇవ్వడం కోసం బొగ్గు బ్లాక్ ల వేలం పాటను నిర్వహించడం జరిగింది. బొగ్గు బావులు,పరిశ్రమ ప్రభుత్వం చేతిలో ఉండడం మూలంగానే బొగ్గుతో తయారయ్యే కరెంటు తక్కువ ధరకు వస్తుంది. దీనివలన రైతులు పంటలు పండించడానికి వ్యవసాయ మోటార్లకు, పేదలకు ఇండ్లకు 200 యూనిట్ల కరెంటు ఉచితము ఇవ్వడం జరుగుతుంది.కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న బీజేపీ,మోడీ ఉచిత కరెంటును ఎత్తివేసే కుట్రలు చేస్తున్నారు.ప్రజలందరికీ నష్టం చేసే విధంగా మోడీ ప్రభుత్వం బొగ్గు బావులను ఆదాని,అంబానిలకు కట్టబెట్టడం కోసమే వేలంపాటను నిర్వహించడం జరిగింది. దీన్ని రద్దుచేసి,సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాక్లను కేటాయించాలని వ్యవసాయానికి,పేదల గృహాలకు ఉచిత కరెంటు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బోడెంకి చందు చెన్నూర్ ఏరియా కార్యదర్శి,దాసరి రాజేశ్వరి జిల్లా నాయకురాలు,సిడాం సమ్మక్క,నాగ జ్యోతి,రేణుక,సత్యం,బి.శ్రీనివాస్భొందయ్య,భుదక్క, బి.సరిత,బి.రమాదేవి,కె.మధుకర్ తదితరులు పాల్గొన్నారు

## హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహగర్జన లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయండి

**- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో షాద్ నగర్ లో కరపత్రాల ఆవిష్కరణ**

షాద్ నగర్ నిజం చెపుతాం నవంబర్ 17 ఈరోజు షాద్ నగర్ నియోజకవర్గం లో సాయి రాజా ఫంక్షన్ హాల్ మాల మహానాడు ఆధ్వర్యంలో హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహగర్జన కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది డిసెంబర్ 1-12-2024 నాడు హైదరాబాద్ పేరేడ్ గ్రౌండ్స్ లో సమయం మధ్యాహ్నం 12 గంటలకు భారీ బహిరంగ సభ కు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయండి మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది పలకండి రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ఉంటే చూస్తూ ఊరుకోవద్దు మన హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించుదాము బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగ హక్కులు కాపాడుతూనే మాలల ఆత్మగౌరవానీ కాపాడుకునే ఉద్యమంలో భాగస్వామ్యం అవుదాంమాలల సింహ గర్జననికి షాద్నగర్ నుండి ఉద్యోగులు విద్యార్థులు కర్షకులు కార్మికులు మహిళలు మేధావులు మాల కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ గోపాల్ కోఆర్డినేటర్ యాదగిరి రాష్ట్ర కొకన్వీనర్ కేశవులు జిల్లా కోకన్వీనర్ మహేష్